గణేష్ మహారాజ్‌కి జై..

వినాయకచవితి నవరాత్రి ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో వాడవాడలా గణేష్ విగ్రహాలు కొలువుతీరాయి. మండపాలు, టెంట్లు ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. విద్యుత్ దీపాలతో అలకరించి పలు రూపాల్లో ఉన్న గణేష్ విగ్రహాలను ప్రతిష్ఠించారు. రెండోరోజు మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. పలుచోట్ల ఏర్పాటు చేసిన గణేష్ మట్టి విగ్రహాలు ఆకట్టుకున్నాయి. జై.. భోలో.. గణేష్ మహరాజ్‌కి జై.. అంటూ భక్తుల నినాదాలు మార్మోగాయి. పట్టణాలు, గ్రామాల్లో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. – సాక్షి నెట్‌వర్క్


టేకులపల్లి సెంటర్‌లో వినాయక మండపాన్ని ప్రారంభిస్తున్న ఇల్లెందు ఎమ్మెల్యే హరిప్రియ


కొత్తగూడెంటౌన్: శ్రీ చండీ సర్వజ్ఞ పీఠంలో..


ఇల్లెందు: కాకతీయనగర్‌లో..


పూజలో పాల్గొన్న కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా


పాల్వంచ: శాస్త్రి రోడ్‌లో..


ఇల్లెందురూరల్: కొమరారంలో..


పాల్వంచరూరల్: పాండురంగాపురంలో..


కొత్తగూడెంటౌన్: కూలీలైన్‌లో..


చిన్నబజార్‌లోని మండపంలో పూజలందుకుంటున్న సిద్ధి, బుద్ధి, వినాయకుడు


సుజాతనగర్: పూజలు చేస్తున్న భక్తులు


ఇల్లెందు: పట్టణంలోని నెంబర్-2 బస్తీలో..


సింగరేణి అధికారుల ప్రత్యేక పూజలు


పాల్వంచరూరల్: పెద్దమ్మతల్లి ఆలయంలో ..



జూలూరుపాడు: కాకర్ల శ్రీఆంజనేయస్వామి ఆలయంలో.., పాపకొల్లులో..


టేకులపల్లి హైటెక్(సింగరేణి) కాలనీలో..

క్లుప్తంగా

పీఆర్‌సీని నియమించాలి

ఇల్లెందు: రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ, ఉద్యోగులకు జూలై నుంచి నూతన పీఆర్‌సీ అమలు చేయాల్సి ఉన్నందున ఆలస్యం చేయకుండా వెంటనే పీఆర్‌సీ కమిషన్ నియమించాలని, ఐఆర్‌ను ప్రకటించాలని టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు హరిలాల్ నాయక్, రాష్ట్ర మాజీ కార్యదర్శి ఎస్.పూర్ణచందర్‌రావు తెలిపారు. మంగళవారం రొంపేడు గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో జరిగిన టీపీటీఎఫ్ మండల శాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించటంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. సమావేశంలో భాగ్యారావు, సీహెచ్ రమేష్, నాగుల్ మీరా పాల్గొన్నారు.

జేకే ఓసీ నిర్వాసిత ప్రాంతంలో సర్వే ప్రారంభం

ఇల్లెందురూరల్: సింగరేణి త్వరలో ప్రారంభించనున్న జేకే ఓసీ నిర్వాసిత ప్రాంతమైన మండలంలోని విజయలక్ష్మీనగర్‌లో మంగళవారం సింగరేణి, రెవెన్యూ అధికారులు ఇంటింటి సర్వే ప్రారంభించారు. కుటుంబ సభ్యుల వివరాలు సేకరించి, ఇంటికి నంబర్ కేటాయించారు. ఇదిలా ఉండగా ప్రసుత్తం నిర్వాసిత ప్రాంతంలో మాత్రమే సర్వే చేయడం వల్ల దశాబ్దాలుగా నివాసం ఉంటున్న తమకు అన్యాయం జరుగుతోందని సమీపంలో నివాసం ఉంటున్న ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డేంజర్ జోన్‌ను మరో వంద మీటర్లు పెంచి సర్వే చేపట్టాలని, లేనిపక్షంలో తాము కూడా ఆందోళన చేస్తామని తిలక్‌నగర్ ప్రజలు మంగళవారం సమావేశమై తీర్మానం చేసుకున్నారు. ఈ మేరకు సింగరేణి అధికారులను కలిసి వినతిపత్రం అందజేస్తామని చెప్పారు.

ప్రభుత్వ స్థలం చూపండి

పాల్వంచరూరల్: కిన్నెరసాని గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణం కోసం అధికారులు జాయింట్ సర్వే నిర్వహించి స్థలం చూపాలని స్థానికులు కలెక్టర్, ఐటీడీఏ పీఓలను మంగళవారం వినతిపత్రం అందజేశారు. మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ భవన నిర్మాణం కోసం జూలై 6న పంచాయతీ పాలకవర్గం సమావేశమై ఖాళీ స్థలంలో పంచాయతీ భవన నిర్మాణం కోసం ప్రయత్నం చేస్తుండగా కొంతమంది అడ్డంకులు సృష్టించినట్లు చెప్పారు. ఇప్పటికైనా ఉన్నాధికారులు స్పందించి పంచాయతీ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరారు. చెంచయ్య, శెట్టిపల్లి లక్ష్మణరావు, గుమ్మడి వెంకటేశ్వర్లు, వజ్జ రామకృష్ణ, వజ్జసాయి పాల్గొన్నారు.

బీజేపీ విశ్వబ్రాహ్మణ కన్వీనర్‌గా క్రాంతి

పాల్వంచరూరల్: భారతీయ జనతా పార్టీ విశ్వబ్రహ్మణ సెల్ జిల్లా కన్వీనర్‌గా పాల్వంచ మండలం ప్రభాత్‌నగర్‌కు చెందిన పోల్లోజు క్రాంతిని నియమించారు. హైదరాబాద్‌లోని శిల్పకళావేదికలో సోమవారం జరిగిన విశ్వకర్మ సభలో మాజీ బీసీ కమిషన్ సభ్యులు క్రాంతికి నియామకం పత్రాన్ని అందజేశారు.

రిటైర్డ్ హెచ్‌ఎంకు జాతీయ పురస్కారం

జూలూరుపాడు: పాపకొల్లు గ్రామానికి చెందిన రిటైర్డ్ హెచ్‌ఎం మద్దిశెట్టి వెంకటేశ్వరరావు తెలుగు వెలుగు జాతీయ పురస్కారాన్ని అందుకున్నారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా ఆదివారం హైదరాబాద్ త్యాగరాయ గాన సభలో ఈ అవార్డు అందుకున్నట్లు మంగళవారం విలేకరులకు తెలిపారు.

హెచ్‌ఎంల బదిలీ

జూలూరుపాడు: పలు పాఠశాలల హెచ్‌ఎంలు మంగళవారం బదిలీ అయ్యారు. పాపకొల్లు హైస్కూల్ హెచ్‌ఎంగా పని చేస్తూ జూలూరుపాడు ఇన్‌చార్జ్ ఎంఈఓగా విధులు నిర్వర్తిస్తున్న గుగులోత్ వెంకట్ ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం ముచ్చర్ల హైస్కూల్‌కు బదిలీ అయ్యారు. పడమటనర్సాపురం హైస్కూల్ హెచ్‌ఎం ఎస్ దుర్గాప్రసాద్ బోనకల్లు మండలం చిరునోముల హైస్కూల్‌కు బదిలీ కాగా, ఆ స్థానంలో చండ్రుగొండ మండలం పోకలగూడెం హైస్కూల్ హెచ్‌ఎం జుమ్కీలాల్ వచ్చారు. కాకర్ల హైస్కూల్ హెచ్‌ఎం బి.బాలాజీ రుద్రంపూర్ హైస్కూల్‌కు వెళ్లగా, చండ్రుగొండ మండల రేపల్లెవాడు హైస్కూల్‌లో పని చేస్తున్న పి.సంజీవరావు ఇక్కడకు వచ్చారు. గుండెపుడి హైస్కూల్ హెచ్‌ఎంగా విధులు నిర్వర్తిస్తున్న లలితా భవానీ ఖమ్మం జిల్లా రఘునాథపాలెం హైస్కూల్‌కు బదిలీ కాగా, చండ్రుగొండ మండలం మద్దుకూరు హైస్కూల్ హెచ్‌ఎంగా పని చేస్తున్న మంగవేణి గుండెపుడి వచ్చారు. పాపకొల్లు, జూలూరుపాడు హైస్కూల్స్‌కు ఇన్‌చార్జ్ హెచ్‌ఎంలు విధులు నిర్వర్తిస్తున్నారు.

బొగ్గు ఉత్పత్తి లక్ష్యం సాధించాలి

ఇల్లెందు: 2024–25 బొగ్గు ఉత్పత్తి లక్ష్య సాధన కమిటీ సమావేశం మంగళవారం ఏరియా జీఎం జాన్ ఆనంద్ అధ్యక్షతన వైసీఓఏ క్లబ్‌లో జరిగింది. ముఖ్యఅతిథులుగా జీఎం(సీపీపీ) జక్కం రమేష్, జీఎం(సర్వే) పీఎస్‌కే రవి, జీఎం(క్వాలిటీ) నారాయణరావు, కార్పొరేట్ అధికారులు హాజరయ్యారు. మాట్లాడుతూ.. ఇల్లెందు ఏరియా బొగ్గు ఉత్పత్తిలో ఎల్లప్పుడూ అగ్రభాగాన ఉంటుందన్నారు. 2024–25లో లక్ష్యాన్ని అధిగమించాలన్నారు. నాణ్యమైన బొగ్గు కీలకం అని, అందుకు అధికారులు సలహాలు, సూచనలు స్వీకరించాలని కోరారు.

పేదల గుడిసెల తొలగింపు గర్హనీయం


మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య

ఇల్లెందురూరల్: మండలంలోని బాలాజీనగర్‌లో పేదల గుడిసెలను తొలగించేందుకు అధికారులు చర్యలు తీసుకోవడం సరికాదని జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య అన్నారు. పేదలు గుడిసెలు వేసుకున్న ప్రాంతాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గతంలో సింగరేణి ఆధీనంలో ఉన్న భూభాగాన్ని రెవెన్యూ అధికారులు గ్రామపంచాయతీకి అప్పగించినట్లు చెప్పారు. ఆ స్థలంలో నిరుపేదలు గుడిసెలు వేసుకుంటే రెవెన్యూ, పోలీసు అధికారులు తరచు సందర్శించి గుడిసెలు ఖాళీ చేయాలని హెచ్చరించడం సరికాదన్నారు. వీలైతే అధికారులు సర్వే నిర్వహించి సంబంధిత పేదలకు గృహలక్ష్మి పథకం వర్తింపజేసేలా సహకరించాలని సూచించారు. బాలాజీనగర్ సర్పంచ్ పాయం స్వాతి, సీపీఎం మండల కార్యదర్శి నబీ, మోహన్‌రావు, కాంగ్రెస్ నాయకులు బానోత్ శారద, తాటి భిక్షం, మడుగు సాంబమూర్తి, చెన్నూరి కృష్ణ, పెద్దినేని హరినాథబాబు, పాయం అంజనేయులు, మదారమ్మ పాల్గొన్నారు.

బొగ్గు తవ్వకాలు ప్రైవేట్ ఏజెన్సీలకు ఇవ్వొద్దు


మాట్లాడుతున్న రాజ్‌కుమార్

సింగరేణి(కొత్తగూడెం): ఓబీ బొగ్గు తవ్వకాలను ప్రైవేట్ ఏజెన్సీలకు ఇవ్వటం సరైంది కాదని, సంస్థలో అవుట్ సోర్సింగ్ కార్మికుల నియామకాలతో పర్మనెంట్ కార్మికుల సంఖ్య తగ్గుతోందని, కంపెనీ చేపడుతున్న ఇటువంటి చర్యలతో సింగరేణి భవిష్యత్ ప్రశ్నార్థకం కానుందని వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కే.రాజ్‌కుమార్ అన్నారు. మంగళవారం కొత్తగూడెం ఏరియా ఏరియా వర్క్‌షాపులో జరిగిన గేట్‌మీటింగ్‌లో ఆయన మాట్లాడారు.

సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల నిర్వహణలో యాజమాన్యం నిర్లక్ష్యం చేస్తూ ఎప్పటికప్పుడు కుంటిసాకులతో వాయిదా వేయటానికి వ్యతిరేకంగా కోర్టులో పిటిషన్ వేసిందని, తద్వారా ఈనెల 11న ఎన్నికల నిర్వహణాధికారి (డిప్యూటీ సీఎల్‌సీ) అన్ని యూనియన్‌లతో సమావేశం నిర్వహించి తిరిగి ఈనెల 22న సమావేశం ఏర్పాటు చేసిందని, ఈసారైనా ఎన్నికల తేదీ నిర్వహిస్తారో లేదోనన్నారు. కేంద్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జి.వీరస్వామి, బ్రాంచి కార్యదర్శి వి.మల్లికార్జున్‌రావు, ఉపాధ్యక్షుడు కే.రాములు, గట్టయ్య, ఎస్.నాగేశ్వరరావు, శ్రీనివాస్, మధుకృష్ణ, ఆది రాజేందర్, గైరి వరప్రసాద్ పాల్గొన్నారు.

స్వచ్ఛతపై విద్యార్థుల మానవహారం


చుంచుపల్లి: రుద్రంపూర్‌లో మానవహారం చేపట్టిన విద్యార్థులు

చుంచుపల్లి: స్వచ్ఛతా హి సేవాలో భాగంగా రుద్రంపూర్ గ్రామపంచాయతీలో మంగళవారం పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాలల విద్యార్థులచే మానవహారం, ర్యాలీలు, ఆటల పోటీలు, క్విజ్, వ్యాసరచన పోటీలను నిర్వహించి పరిసరాల పారిశుద్ధ్యంపై ప్రతిజ్ఞ చేయించారు. మండల పంచాయతీ అధికారి గుంటి సత్యనారాయణ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల మేరకు వచ్చే నెల 2 వరకు ప్రతి గ్రామ పంచాయతీలో పచ్చదనం–పారిశుద్ధ్యం పనులను నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గుమ్మడి సాగర్, ఉపసర్పంచ్ షాహిన్, హెచ్‌ఎం బాలాజీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాల్వంచరూరల్: తోగ్గూడెం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులు మంగళవారం స్వచ్ఛత హి సేవా కార్యక్రమం ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో కార్యదర్శి రవికుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గణేష్ ప్రతిమల పంపిణీ


గణపతి ప్రతిమను అందజేస్తున్న రాజశేఖర్

చుంచుపల్లి: ప్రకృతి ప్రేమికుడు మొక్కల రాజశేఖర్ వినాయక చవితి సందర్భంగా విత్తన మట్టి వినాయక ప్రతిమలను భక్తులకు పంపిణీ చేశారు. విగ్రహాలను వివిధ రకాల గింజలు, మొక్కలతో తయారు చేశారు. కొత్తగూడెంలోని పలు ప్రాంతాలలో రాజశేఖర్ సోమవారం ఇంటింటికీ వెళ్లి ఉచితంగా అందజేశారు. మాట్లాడుతూ.. నవరాత్రుల అనంతరం ఇంటి ఆవరణంలోని ఖాళీ ప్రదేశాలలో విగ్రహాలను నిమజ్జనం చేస్తే.. ఆ ప్రతిమల్లోని గింజలు, మొక్కలు నాటుకొని చెట్లుగా పెరుగుతాయన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

పాల్వంచ: ఓపెన్ టెన్త్, ఇంటర్ ప్రవేశాలకు ఈనెల 21వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని స్టార్ చిల్డ్రన్స్ స్కూల్ స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ జి.భాస్కర్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గృహిణులు, వ్యాపారంలో ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలని, వివరాలకు 9866806532 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

ఎస్సీ వర్గీకరణ న్యాయమైంది..

ఇల్లెందు: ఎస్సీ వర్గీకరణ నాయమైందని ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి మెంతెన వసంతరావు మాదిగ అన్నారు. పట్టణ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్ష మంగళవారం 5వ రోజుకు చేరింది. మాట్లాడుతూ.. మూడు దశాబ్దాలుగా రెండు రాష్ట్రాల్లో వర్గీకరణ పోరాటం జరుగుతోందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాదిగ ఉపకులాలకు న్యాయం జరిగేట్లు బిల్లును ప్రవేశపెట్టాలని కోరారు. బొమ్మర ముత్యం, మోకాళ్ల కృష్ణ, రావూరి రవి, ఆనందరావు, జనక ఇస్తారీ, సర్వయ్య దీక్షకు మద్దతు తెలిపారు.

సెల్‌ఫోన్లు అప్పగింత

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడేనికి చెందిన నిమ్మగట్టి అజయ్‌కుమార్, కుశాల్‌జైన్ వారి సెల్‌ఫోన్లను పోగొట్టుకున్నారు. ఈ క్రమంలో త్రీటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఆ ఫోన్లను ట్రేస్ చేసి మంగళవారం బాధితులకు అప్పగించారు.

గెలిచినా.. ఓడినా ప్రజలతోనే ఉంటా..


అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వనమా

పాల్వంచ: సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతో పెద్ద ఎత్తున నిధులు తెచ్చి కొత్తగూడెం నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం మున్సిపాలిటీలో రూ.7కోట్ల నిధులతో పేటచెరువు, పిల్లవాగు, కొత్తూరు, గుడిపాడు, శ్రీనివాస కాలనీ, కుంటినాగులగూడెం తదితర ఏరియాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వనమా మాట్లాడారు. ప్రతి గడపకు కేసీఆర్ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయడం జరుగుందన్నారు. ఇప్పటి వరకు రూ.3వేల కోట్ల నిధులతో కొత్తగూడెం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసినట్లు చెప్పారు. ఓడినా.. గెలిచినా.. ప్రజలతోనే ఉన్నానని, ఓట్ల కోసం వచ్చే నాయకుడిని కాదని, ప్రజల కష్టాసుఖాల్లో పాలు పంచుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎ.స్వామి, డీఈ మురళీ, ఏఈ రాజేశ్, కొత్వాల శ్రీనివాసరావు, మంతపురి రాజుగౌడ్, ఎస్‌వీఆర్‌కే.ఆచార్యులు, కాంపెల్లి కనకేశ్, కనగాల నారాయణరావు, సీతారం, మల్లెల శ్రీరామ్మూర్తి, కాల్వ ప్రకాశ్‌రావు, దాసరి నాగేశ్వరరావు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, రమణమూర్తి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

సవరణలతో మహిళా బిల్లు పెట్టాలి


మాట్లాడుతున్న శారద

సింగరేణి(కొత్తగూడెం): 27 ఏళ్లుగా ఓబీసీ మైనార్టీల సవరణతో మహిళా బిల్లు ప్రవేశపెట్టాలని ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యూ) డిమాండ్ చేస్తుందని దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేశామని పీవోడబ్ల్యూ నాయకురాలు బయ్యా శారద అన్నారు. మంగళవారం కొత్తగూడెంలోని జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళా బిల్లు ఆమోదించాలని కోరుతూ మూడుసార్లు చలో పార్లమెంట్ ధర్నాకు వెళ్లామని, అనేకసార్లు రాష్ట్ర సదస్సులు నిర్వహించామన్నారు. యథాతథంగా కాకుండా ఓబీసీ మైనార్టీ సవరణతో బిల్లు ఆమోదించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 27 సంవత్సరాలుగా లాలూ, ములాయం, శరద్‌పవార్, శరద్ యాదవ్‌లు గొడవ చేసినట్లుగా చూపి ఇప్పటి వరకు పార్లమెంట్‌లో బిల్లును అమోదించకుండా సాకు చూపారని విమర్శించారు. కార్యక్రమంలో నోముల కళావతి, కల్తీ రాములమ్మ, మోకాళ్ల సుగుణ, మల్లూరి సుగుణ, రెల్ల నాగలక్ష్మి పాల్గొన్నారు.

అధికారులపై చర్యలు తీసుకోండి


ఎస్పీకి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కొత్తగూడెంటౌన్: భారతీయ సర్వ సమాజ్ మహాసంఘ్ తెలంగాణ స్టేట్ చైర్మన్ మద్దిశెటి సామెలుపై అక్రమ కేసులు పెట్టారని, అందుకు కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలని మంగళవారం ఎస్పీ కార్యాలయం ఎదుట బీఎస్ఎస్ఎం ఇండియా ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఎస్పీ కార్యాలయం ఎదుట బీఎస్ఎస్ఎం కార్యకర్తలు బైఠాయించి నినాదాలు చేశారు. ఎస్పీకి వినతిపత్రం అందజేశారు. సంఘం వైస్ చైర్మన్ కాశీ సతీష్ కుమార్ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టి ఆ చట్టాలను దుర్వినియోగం చేస్తున్నారని, మూడేళ్ల తరువాత తప్పుడు కేసు బనాయించడం సరికాదన్నారు. ఒక్కరోజులో మద్దిశెట్టి సామెలుపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారని, గొత్తికోయల్లో కొంతమంది కావాలనే ఇలాంటి తప్పుడు కేసులు పెట్టారని ఆరోపించారు. కార్యక్రమంలో మాదిగ ఏపీ రాష్ట్ర చైర్మన్ పీటర్, ముద్ర రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వార్ష వెంకటన్న, ఈసం రవి, గుగులోతు రమేష్, బానోతు రవి, పలగాని శ్రీనివాసరావు, గరిడేపల్లి రవి, వెంకటేష్, భవాని, రాంచందర్, సుష్మ, రాజేశ్వరీ, మంగీ, సీత, కుమారీ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై విచారణ జరిపించండి

కొత్తగూడెంఅర్బన్: అభివృద్ధి పేరుతో కొత్తగూడెం నియోజకవర్గంలో రూ.కోట్ల నిధులు పక్కదారి పడుతున్నాయని అందుకు ప్రగతి మైదానంలో జరుగుతున్న పనులే నిదర్శనమని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు. పార్టీ శ్రేణులతో కలిసి ఆయన ప్రగతి మైదానంలో జరుగుతున్న పనులను మంగళవారం పరిశీలించారు. కామేష్ మాట్లాడుతూ.. సింథటిక్ ట్రాక్ పేరుతో కొన్ని నెలలుగా ఇక్కడ పనులు జరుగుతున్నాయన్నారు. అభివృద్ధి పేరిట గుంతలు తవ్వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రౌండ్ చుట్టూ నాసిరకం మెటీరియల్ వాడుతున్నారని విమర్శించారు. ప్రశ్నించేవారు లేరని అడ్డగోలుగా పనులు చేస్తున్నారని, ఇష్టారాజ్యంగా బిల్లులు డ్రా చేసుకుంటున్నారని ఆరోపించారు. దీనిపై కలెక్టర్, అధికారులు దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గంధం మల్లికార్జున్‌రావు, వంగా రవిశంకర్, సందెల సందీప్, తాటిపాముల హరికృష్ణ పాల్గొన్నారు.

సబ్‌కోటా రిజర్వేషన్ కల్పించాలి


నినాదాలు చేస్తున్న బీసీ సంఘం నాయకులు

కొత్తగూడెంఅర్బన్: మహిళా బిల్లులో సబ్ కోటా రిజర్వేషన్ కల్పించకపోతే అత్యధిక జనాభా కలిగిన వెనుబడిన వర్గాల మహిళాలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మాడిశెట్టి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం కొత్తగూడెంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కేబినేట్ సమావేశం నిర్వహించి పలు కీలక నిర్ణయాలు తీసుకొని పార్లమెంట్‌లో 33 శాతం రిజర్వేషన్ బిల్లు నిర్ణయం హర్షణీయమన్నారు. దీంతో పాటుగా కేంద్రప్రభుత్వం వెంటనే మహిళా బిల్లును, బీసీ బిల్లును అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కొదుమూరి సత్యనారాయణ, భూపతి శ్రీనివాసరావు, కె.రామచారి, యాదగిరి, దేవి, స్వప్న, అఖిల, నాగమణి పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమ్మెకు మద్దతు

ఇల్లెందురూరల్: తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీ ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం కొనసాగింది. ఈ సందర్భంగా శిబిరంలో మంగళవారం అఖిల పక్ష నాయకులు అంగన్‌వాడీ ఉద్యోగులకు మద్దతుగా రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. మాట్లాడుతూ.. సమ్మె విచ్ఛిన్నానికి ప్రభుత్వం చేసే కుట్రలు అన్ని పార్టీలు సంఘటితంగా ఎదుర్కోవాలని కోరారు. సమావేశంలో నబీ, బంధం నాగయ్య, దేవరకొండ శంకర్, ఆవునూరి మధు, తుపాకుల నాగేశ్వరరావు, రాసుద్దీన్, సారంగపాణి, యాకన్న, రమేష్, డాక్టర్ రవి, పులి సైదులు, గుడివాడ నాగేశ్వరరావు, వంశీ, సీహెచ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జూలూరుపాడు: అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జూలూరుపాడులో అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ చేపట్టిన నిరసన కార్యక్రమం తొమ్మిదో రోజు మంగళవారం కొనసాగింది. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ భూక్యా లలిత, సీతామహాలక్ష్మి, పుల్లమ్మ, ఆదిలక్ష్మి, విద్య, సుమిత్ర, విజయలక్ష్మి, స్రవంతి, జయ, నాగమణి, సుజాత, రమాదేవి, జ్యోతి పాల్గొన్నారు.

టేకులపల్లి: తొమ్మిది రోజులుగా అంగన్‌వాడీలు సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వ పట్టనట్లు వ్యవహరిస్తోందని నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం టేకులపల్లి సమ్మె శిబిరం వద్ద సీపీఎం, సీపీఐ, కాంగ్రెస్, న్యూడెమోక్రసీ, సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎఫ్‌టీయూ, బీఎస్పీ ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ.. సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు అన్ని పార్టీలు అండగా ఉంటాయని పోరాటాలు ఉధృతంగా నిర్వహించేందుకు అంగన్‌వాడీలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కొండపల్లి శకుంతల, వై.ఇందిర, వివిధ పార్టీలు, యూనియన్ల నాయకులు పాల్గొన్నారు.

సుజాతనగర్: సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీ టీచర్లు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం తొమ్మిదో రోజుకు చేరింది. శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం చెల్లించాలనే తదితర డిమాండ్లతో సీఐటీయూ, ఏఐటీయూసీ ఆధ్వర్యాన ఈ నెల 11 నుంచి అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు సమ్మె కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే సమస్యలకు పరిష్కరించాలని అంగన్‌వాడీలు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వి.జ్యోతి, కళావతి, శేషమణి, శారద, నిర్మల, నాగమణి, పద్మ, హేమలత, మాధవి పాల్గొన్నారు.


సుజాతనగర్: సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలు


టేకులపల్లి: అఖిల పక్షం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం